కలెక్టర్‌కు బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఏడాది ఓటర్ల జాబితా తయారీలో, సమ్మరీ రివిజన్‌లో విశేస కృషి చేసి ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు, నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురష్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగనున్న కార్యక్రమంలో కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఈ అవార్డును స్వీకరిస్తారు. కలెక్టర్ తో పాటు జిల్లాలో మరో నలుగురు అధికారులు, సిబ్బంది కూడా బెస్ట్ ఎలెక్టోరల ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికైనట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ వి.ఎస్. లోకేశ్వర్ రావు, ఎఇఆర్ఓ గా విధులు నిర్వర్తించిన రంపచోడవరం తహసిల్దార్ పి. రామకృష్ణ, పాడేరు పిఎస్ నంబర్ 153 బిఎల్ఓ వి. సౌందర్య, అరకు పిఎస్ నంబర్ 294 బిఎల్ఓ కె. సుదర్‌రావులు ఎంపికయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని గిరిజన మంత్రికి వినతి

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో ఎప్పటినుంచో ఉన్న సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం అందించినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంటుపర్తి బుజ్జిబాబు తెలిపారు గురువారం నాడు మంత్రి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలచి అనంతగిరి మండలంలో దీర్ఘకాలికంగా కొన్ని సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలియ చేసినట్లు తెలిపారు వాటిల్లో ముఖ్యంగా అనంతగిరి పంచాయతీ భారజోల గ్రామానికి సిసి రోడ్డు ఏర్పాటు, హేక్టాగూడ గ్రామానికి గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పాత్ వే నిర్మించింది అనే అయితే తుఫాన్ వల్ల కొట్టుకుపోయిన గత ప్రభుత్వం పట్టించుకోలేదని మరల నిర్మాణం చేపట్టాలని కోరారు. దిగువ శోభ నుంచి పోర్న పొదరు, సింగర్భ నుంచి సాడా మీదుగా గొందివలస కు, అలాగే సింగర్భ నుంచి కాపాటి వలస మీదుగా బలియగూడ లకు రహదారి సౌకర్యాలు కల్పించాలని కోరమన్నారు. ఈ వినతి పై మంత్రి స్పందిస్తూ అన్ని పరిశీలించి త్వరలో నంజూరి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మొస్య జోగులు, తెలుగుదేశం కార్యకర్తలు దయనిది, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని కంద్రుం పంచాయతీ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. సంజీవరావు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు త్యాగాలు మరువ లేనివని ఆయన కొనియాడారు. అదేవిధంగా ఆయన స్ఫూర్తితో ప్రత్యేక విద్యార్థి చదువుతోపాటు దేశం కొరకు సేవలందించే దిశగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ బాలకృష్ణ, నిరంజన్, తులసి దాస్, శ్యాంసుందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ల స్థలాల జాయింట్ సర్వే వేగంగా పూర్తి చేయండి

కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర-అరకులోయ : అధికారులు సమన్వంతో సెల్ టవర్ల సర్వే వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ, నెట్ వర్క్ ఆపరేటర్లు సంయుక్తంగా జాయింట్ సర్వే పూర్తి చేసి సెల్ టవర్ల నిర్మాణాలు చేపట్టాల పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయం నుండి ఐటిడి ఏపిఓ, సబ్ కలెక్టర్, అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు, బి ఎస్ ఎన్ ఎల్, జియో, ఎయిర్ టెల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ టవర్ల నిర్మాణానికి ఎదరవుతున్న స్థలాల పరిశీలించిన సమగ్రమైన సర్వే చేసి ప్రతిపాదిస్తే జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి అనుమతులు జారీ చేస్తామన్నారు. సర్వే రిపోర్టులు వెంటనే సమర్పించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటిడిఎ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు కె.వేణుగోపాల్, పంచాయతీ రాజ్ ఇఇటి.కొండయ్య పడాల్, జియో, ఎయిర్ టెల్, బిఎస్ఎన్ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని పెద్దమట్ట పల్లి గ్రామంలో బుధవారం సున్నం వెంకటరామయ్య వయసు(63) ఉదయం 6:20 గంటలకు మరణించడం జరిగింది. సమాచారం తెలుసుకుని, బాధిత కుటుంబ సభ్యులకు గురువారంజమాల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యం లో 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, సయ్యద్ సర్వరాజు, మల్లిఖార్జునరావు, సిద్దు, శేఖర్, ఆ ది, గొంది చంద్రయ్య, మోదుగు వెంకన్న బాబు, గద్దం కృపారావు, బొర్రా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లగ్జరీ సర్వీసును దుంబ్రిగూడ వరకు పొడిగించాలంటూ వినతి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : విశాఖ నుంచి అరకు వరకు నడుస్తున్న లగ్జరీ ఆర్టీసీ సర్వీసు ను దుంబ్రిగూడ మండల కేంద్రం వరకు పొడిగించాలని విజయనగరం ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దొన్ను దొరకు స్థానిక టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో అధిక సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తున్నారని మండల కేంద్రంలో తెల్లవారు ఉదయం నుంచి రాత్రి వరకు పర్యాటకులు ప్రయాణికులతో రద్దీగా ఉంటున్నారన్నారు. అరకు వరకు నడుస్తున్న లగ్జరీ సర్వీసెస్ బస్సును దుంబ్రిగూడ వరకు పొడిగించి పర్యాటకులు, గిరిజనులకు సౌకర్యం కల్పించాలని వినత పత్రాలు పేర్కొన్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు రవి, గంగాధర్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

భూమి దాతలకు న్యాయం చేకూర్చకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

భూదాత గిరిజనులు ఆందోళన

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : దుంబ్రిగూడ మండల కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న ఏకలవ్య పాఠశాలకు భూదాతలుగా నిలిచిన గిరిజన రైతులకు పాఠశాలలో ఉపాధి అవకాశాలు కల్పించలేక పోతే కుటుంబ సమేతంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని భూదాతలైన గిరిజనులు పాఠశాల ప్రాంగణం వద్ద గురువారం ఆందోళన చేశారు. పాఠశాల ప్రవేశ ద్వారంలో బూదాతల్లో ముళ్ళకంపలతో అడ్డుపెట్టి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో బాధితులు మాట్లాడుతూ 2015 సంవత్సరంలో ఏకలవ్య పాఠశాల మండలానికి మంజూరు అయిందని, నిర్మాణానికి ప్రభుత్వ స్థలం లేక పాఠశాల నిర్మాణానికి భూదాతలు ఉంటే వారికి పాఠశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతాదని, అప్పటి ఐటీడీఏ పిఓ స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు చెప్పడంతో ఐదు కుటుంబాలకు సంబంధించి పట్టా భూములు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అయితే బూదాతల్లో ఒకరికి మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించి మిగతా వారిని ఉపాధి ఉద్యోగ అవకాశం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఈ విషయంపై గురుకులం ఓ ఎస్ డీ నీ సంప్రదిస్తే భూధతలైన అందరికీ ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందని ఆయన చెప్పడంతో ఒక్కసారిగా కంగుతున్నామన్నారు. పట్టా భూమిని ఇచ్చి పదేళ్లు కావస్తున్నప్పటికీ భూధతలైన మాకు ఇప్పటివరకు పాఠశాలలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు వచ్చినటువంటి అధికార సమాచారం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు మావైతే ఉపాధి ఉద్యోగ అవకాశాలు మరొకరికి కల్పిస్తారా అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. భూదాతలైన మాకు న్యాయం చేకూర్చింతవరకు ఆందోళనలు చేపడుతూనే ఉంటామని వారు హెచ్చరించారు.

రహదారి ఆక్రమణలు చేస్తే చర్యలు తప్పవు : సీఐ

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ సంత మార్కెట్లో వద్ద దుకాణాలు పెట్టకుండా నేషనల్ హైవే రోడ్డు ఇరువైపులా సంత దుకాణాలు కిరాణా, బట్టల షాపులు రోడ్డుపై వేయుట వలన ఏదైనా ప్రమాదం జరగవచ్చని స్థానిక ప్రజా ప్రతినిధులు దుకాణధార వ్యాపారస్తులతో మాట్లాడటం జరిగిందని జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్, ఎస్ఐ అప్పలసూరి తెలపారు. ఈ సందర్భంగా సిఐ హరి ప్రసాద్ మాట్లాడుతూ సంత మార్కెట్ డౌన్ గా ఉండట వలన దాంతో ట్రాఫిక్ ఎక్కువ కావడం రోడ్డుపై దుకాణాలు వేయటం వినియోగదారులు దుకాణాల వద్ద వస్తువులు కొనేటప్పుడు అటువైపు ఇటువైపు తిరుగుతూన్న సమయంలో వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి పెదవలస సంత మార్కెట్ వద్ద వ్యాపారస్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని పెదవలస వర్తక సంఘం ప్రతినిధులకు ఆయన సూచించారు. హైవే రోడ్ పై దుకాణాలు వ్యాపారస్తులు వేయకూడదని వేసిన యెడల చట్టపరమైన చర్యలు ఉంటాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అప్పలసూరి స్థానిక ప్రజాప్రతినిధులు వర్తక సంఘ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయితీ నేలజర్త గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నేలజర్త దారకొండ రహదారి మధ్య కణుసుమెట్ట గ్రామం వద్ద అకస్మాత్తుగా రహదారికి అడ్డంగా గేదె రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నేలజర్త గ్రామానికి చెందిన పాంగి ప్రసాద్ (25), వంతల సుబ్బారావు(22) ప్రమాదానికి గురయ్యారు. వీరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దారకొండకి తరలించారు. ఇద్దరికి ముఖానికి తలకి బలమైన గాయాలు కావడంతో క్షతగాత్రులను అంబులెన్సులో ప్రాథమిక వైద్యం అందించి చింతపల్లి ఆసుపత్రికి తరలించారు.

యువతకు సురేష్‌కుమార్ ఆదర్శం

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర-పాడేరు : కష్టాలను అధిగమించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్ ఎంతోమంది యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. సురేష్ కుమార్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పరిశోధన చేసి సమర్పించిన 'గిరిజనాభివృద్ధిలో ఐటిడిఎల పాత్ర' పరిశోధనా పత్రాన్ని కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు విజయనగరంలోని కమీషనర్ క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్‌ను డాక్టర్ డివిజి శంకరరావు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురేష్ కుమార్ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని విద్య పట్ల మక్కువతో ఉన్నత విద్యా వంతులుగా ఎదిగి డాక్టరేట్ సాధించడం సంతోషంగా వుందన్నారు. ఆయన కృషి పట్టుదల నేటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు
మారేడుమిల్లి, రంపచోడవరం,
ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం.
7989138129,
7386603589

సిఎస్ఆర్ నిధులకు ప్రతిపాదనలు తయారుచేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : సామాజిక బాధ్యత నిధుల (సిఎస్ఆర్)కు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్ నిధులకు సంబంధించి ప్రతిపాదనలు తయారుచేయుటకు వివిధ జిల్లా అధికారులతో గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అంగన్వాడీ, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, ఉద్యానవన, జలవనరులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, నైపుణ్య అభివృద్ధి సంస్థల పరిధిలో పనులు చేపట్టుటకు, కొత్త ప్రాజెక్టులను చేపట్టుటకు అవకాశం ఉందని వాటిపై సవివరమైన నివేదికలు తయారు చేయాలని ఆయన అన్నారు. సౌర విద్యుత్, కిచెన్ షెడ్స్, పాఠశాలలు, అంగన్వాడీలలో మరుగుదొడ్ల నిర్మాణం, వ్యవసాయ రంగంలో సోలార్ పంప్ సెట్స్, పవర్ వీడర్లు, ఆయిల్ ఇంజిన్లు తదితర పరికరాలు అందించుటకు, వన్ దన్ వికాస్ కేంద్రాలు (విడివికె) క్లస్టర్లుగా బలోపేతం చేసి మహిళలకు ఉపాధి అవకాశాలతో సహా వివిధ ప్రాజెక్టుల వలన ఉత్పన్నమయ్యే ఉపాధి అవకాశాలు వివరిస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర సంస్థలకు సిఎస్ఆర్ నిధులకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని, వారు విడుదల చేసే నిధులకు అనుగుణంగా పనులు, ప్రాజెక్టులు చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యంనాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ. మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్జీవో కార్యాలయంలో జిల్లా విస్తృత సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విస్తృత సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాలో సాగునీటి వనరులకు కొదవ లేదని పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడమే కరువు కాటకాలకు కారణమని దీనిపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గిరిజన రైతంగం పండిస్తున్న జీడి మామిడి పంటకు మద్దతు ధర క్వింటాకు రూ.16,000 ఇవ్వాలని అదే సందర్భంలో ప్రకృతిని నాశనం చేస్తూ సహజ సాగునీటి వనరులను చెరువులను కొండలను పిండి చేస్తున్న క్వారీలపై గ్రామ ప్రజల పోరాటానికి సంఘం మద్దతు ఇస్తుందని ఈ అంశాలపై చర్చించి తదుపరి కార్యాచరణకు ఈ సమావేశంలో నిర్ణయం చేయడం జరుగుతుందని తెలిపారు. కావున సంఘ సమితి సభ్యులు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.వి నాయుడు, కోశాధికారి బొత్స గౌరినాయుడు తదితరులు ఉన్నారు.

మృతిచెందినవారికి కూడా ఉపాధి హామీ బిల్లులు చెల్లించిన వైనం

విశాలాంధ్ర-బలిజపేట : మండలం గురువారం మండల పరిషత్ కార్యాలయం లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై 18వ సామాజిక తనిఖీ నిర్వహణ కార్యక్రమాన్ని పార్వతిపురం ఉపాధి హామీ ప్రాజెక్టర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ గ్రామాల్లో ఇదివరలో చేసిన ఉపాధి హామీ పనులు బిల్లులు చెల్లించే విషయంపై ఆరా తీయగా ప్రతి గ్రామంలో మాస్టర్ లేకుండా కనీస సంతకాలు లేకుండా బిల్డింగ్ బిల్లులు చెల్లింపులు జరిగాయి కొన్ని గ్రామాల్లో మొక్కలు నాటకుండా నాటేమన్నట్టు ఫోటోలు చూపించారు. అందులో భాగంగా అజ్జడ పంచాయతీలో ఉపాధి హామీలో ఆర్ గౌర్నాయుడు, ఎల్ చిన్నమనాయుడు వీరు మరణించి ఉండగా మూడు రోజులు బిల్లులు చెల్లించినట్లు సోషల్ ఆడిట్ విభాగము అధికారులకు చెప్పారు పనుకువలస పంచాయతీలో సుమారు 40 మంది గ్రామములో లేకపోయినా వారిపై బిల్లులు పెట్టడంపై కొండేటి శివ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు గ్రామంలో చదువుకున్న విద్యార్థులకు కూడా వాగ్దేవి రణదేవు నూకరాజుకి వీరిద్దరూ చదువుతున్నప్పటికీ వీటిపై ఉపాధి హామీ బిల్లులు చెల్లించడం పై ఉపాధి హామీ అధికారులు వీరిపై ఎంక్వైరీ జరుపుతామని జి శ్రీ హరిరావు ఏపీడిఓ హామీ ఇచ్చారు కొన్ని గ్రామాలకు కనీసం బోర్డులు లేకుండా వాటిపై బిల్లులు వేలకు వేల బిల్లులు చేయించుకున్నట్లు ఉపాధి అధికారులు వెల్లడించారు. ఉపాధి హామీ పనిచేస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ అసిస్టెంట్లకు దగ్గరనుంచి త్వరలో ఈ యొక్క మొత్తము సొమ్మును రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంపీపీ గుడివాడ నాగమణి జడ్పిటిసి అలసింగి రవికుమార్ ఏపీడిఓ శ్రీహరి రావు ఎస్ఆర్‌పీఎస్ మాధవరావు ఎంపీడీవో విజయలక్ష్మి ఏపీవో కేశవరావు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

శంబర జాతరకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : శంబర జాతరకు ఏర్పాట్లు పక్కాగా, వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జనవరి 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే శంబర పొలమాంబ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగ. జిల్లా కలెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అడుగు పకడ్బందీగా వేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగునీటి సరఫరా కొరత లేకుండా చూడాలని, అవసరమగు పైప్ లైన్లు ముందుగా వేసి నిరంతర సరఫరా ఉండాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్ల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూలైన్లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని అన్నారు. చిల్లర దుకాణాలు ఏర్పాటుకు కొన్ని స్థలాలు గుర్తించి అచ్చట ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నడకదారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు ఉండరాదని ఆయన ఆదేశించారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూలైన్లు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీసులు బందోబస్తు, కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు నిర్వహణ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆదేశించారు. జాతర చూసేందుకు ప్రజలు ఎక్కే ఏనుగు కొండ వద్ద ప్రాణాలను రక్షించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు, డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యంనాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ. మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

రేష్ డ్రైవింగ్ వద్దు... సేఫ్ డ్రైవింగ్ ముద్దు

విశాలాంధ్ర-పాలకొండ : జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం పాలకొండ పట్టణంలో విద్యార్థిని విద్యార్థులతో స్థానిక ఇంధన శకటాల ప్రధాన అధికారులు,టీ వేణుగోపాల్, ఎన్ నవీన్ కుమార్‌ఆధ్వర్యంలో ప్రధాన రహదారి శ్రీ కోటదుర్గమ్మ ఆలయ జంక్షన్ నుంచి ఎలా జంక్షన్ వరకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సేఫ్ డ్రైవింగ్ ముద్దు రేష్ డ్రైవింగ్ వద్దు అని నినాదాలు చేసి ప్రజలకు,వాహన ఆపరేటర్లకు అవగాహన కల్పించారు అనంతరము ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులతో రోడ్డు భద్రత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు,వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వం నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా నిబంధనలు తెలుసుకొని డ్రైవింగ్ చేయాలని సరియైన ధ్రవపత్రాలు కలిగి ఉండాలని వెల్లడించారు, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు ట్రిబుల్ రైడింగ్ సరికాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందితోపాటు విద్యార్థు లతోపాటు ప్రైవేటు వాహనాల ఆపరేటర్లు పాల్గొన్నారు.

స్వయం కృషితో నూతన వ్యవసాయ అభివృద్ధి

విశాలాంధ్ర- సీతంపేట : మండలం దుగ్గి గ్రామం, దుగ్గి పంచాయతీ, సీతంపేట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా.అరిక. రవీంద్ర ఈ అబ్బాయి తన గ్రామంలోనే డిగ్రీ పూర్తి చేసి నిరు ఉద్యోగంతో ఉన్న నేపథ్యంలో, తన స్వయం కృషితో, కుటుంబ సహకారంతో ఫామింగ్ చేసే సమయములో లయ సమస్తా వారి ద్వారా, బెంగళూరులో నెంబర్ 1నేషనల్ అవార్డు తీసువడం ఎంతో గౌరవంగా ఉంది అని కుటుంబ సభ్యులు అన్నారు. భవిష్యత్తులో వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటిస్తానని మన్యం ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి పాటు పడతాను అన్నారు.

విజయవంతంగా ఇద్దరు మహిళలకు హెర్నియ ఆపరేషన్లు

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురువారం ఇద్దరు మహిళలుకు హెర్నియ ఆపరేషన్‌లు జరిగాయని సూపెరెడెంట్ బి.శ్రీనివాస్ తెలిపారు. కొత్తూరు మండలం కాలిగాం గ్రామం కమలమ్మ 70 సంత్సరాలు, భామిని మండల అడ్డంగి గ్రామంకు చెందిన జ్యోతి 40 సంత్సరాలు ఇద్దరు మహిళలకు హెర్నియ ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా డి.వి.శ్రీనివాస్ సివిల్ సర్జన్, డా జయకృష్ణ సివిల్ సర్జన్, డా.రత్నాకర్ అనాలిసిస్ట్ పాల్గొన్నారు.

కాలుష్యం నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆందోళన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండల కేంద్రం దుంబ్రిగూడ, కించుమండ మధ్యలో గల కొత్త వలసలో ఏర్పడుతున్న కాలుష్యాన్ని నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్థానిక గిరిజన సంఘ ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు గురువారం రోడ్డు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ మాట్లాడుతూ కొత్తవలస గ్రామంలో హైవే రోడ్డు నిర్మాణం చేపడుతుండడంతో వాహనాల రాకపోకలతో దుమ్ము,దులి ఏర్పడుతుందన్నారు. దీనివల్ల స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దుమ్ము ధూళి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని పలుమార్లు సంబంధిత హైవే అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారన్నారు. గిరిజన ఆరోగ్యాన్నికాంక్షిస్తూ తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి దుమ్ము, దూళి వేద జల్ల కుండ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కురుపాం : తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం కురుపాం లో ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టి కార్యాలయంలో మండల పార్టీ నాయకులు తో కలిసి లోకేష్ పుట్టినరోజు రోజు కేక్ కట్ చేశారు. అనంతరం ఎపి మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు కు పరీక్షల కు ఉపయోగపడే మెటీరియల్ కిట్ లను వీరేష్ దేవ్ పంపిణీ చేశారు. మంత్రి నారా లోకేష్ మంచి విజనరీ గల గొప్ప యువనేత అని, భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో లోకేష్ కీలకమైన పాత్ర పోషించ నున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మళ్లీ డిజిటల్ ల్యాబ్‌లను ఏర్పాటుకు శ్రీ కారం చుట్టిన గొప్ప దార్శనికత గల నాయకులు అన్నారు. మండల కన్వీనర్ కెవి కొండయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్, మాజీ ఎంపీపీ రమణమూర్తి, జనసేన నాయకులు వంశీ, నాయకులు రమేష్, రామకృష్ణ, సుకేష్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సాలూరు : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువగళం వ్యవస్థాపకులు అయిన నారా లోకేష్ 42 వ జన్మదిన

వేడుకలు గురువారం సాలూరులో మంత్రి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి సాలూరు బ్రిడ్జి వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. 226 రోజులు యువగళం పాదయాత్రతో కార్యకర్తలకు ధైర్యాన్ని నింపినందుకు ప్రతీకగా 226 అడుగుల ఫ్లెక్సీని సాలూరులో వేగావతి నదిపై ఉన్న బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ వద్దకు పార్టీ కేడర్‌తో ఊరేగింపుగా వచ్చి అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాతకి తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర రాజకీయాలలో తనకంటూ ప్రత్యేకతను లోకేష్ ఏర్పాటు చేసుకున్నారన్నారు. యువగళం సారధిగా లక్షలాది యువకుల గొంతుగా మారారన్నారు. రాష్ట్ర భవితకు ఆశాజ్యోతి లోకేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సాలూరు, పాచిపెంట, మక్కువ, మెంటాడ మండలాల పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేష్,పిన్నింటి ప్రసాద్ బాబు,గుళ్ల వేణులతో పాటు పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, సీనియర్ నాయకులు కరిబుగత భాస్కరరావు, ఆముజూరి శ్రీను, ఎక్కుదు గణపతి, దొర లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : ఎటపాక మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అరకు పార్లమెంట్ కార్యదర్శి ముvvా

శ్రీను అద్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీగా కేక్ కటింగ్‌లు ఏర్పాటు చేశారు. సరోజినీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు బ్రెడ్లు అందజేశారు.ఇతర పలు సేవా క్యాక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ముvvా శ్రీను మాట్లాడుతూ వైకాప ప్రభుత్వా అరాచకాలను, అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రజలకు మరింత చేరువయ్యారు. అయన ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, గోడేటి రవి కుమార్, ముvvా రాము, అనుగోదు మొరలి, పెద్దినేని వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రమేష్, ఓకె ముత్తయ్య, ప్రవీణ్, గొసుల వీర్రాజు, శేఖర్, చలపతి, ఆర్ ముత్యాలు, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : ఎటపాక గ్రామంలో పాటి చలపతిరావు స్వగృహం లో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన

వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాటి సంపత్ మాట్లడుతూ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇవ్వగలం పాదయాత్రలో తాను ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చురగొంటున్న యువ నాయకుడు మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసేవిధంగా ఆ దేవదేవుడు ఆయనకు ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి. చలపతిరావు,కిలారి వెంకటేశ్వరరావు, కడియాల వెంకటేశ్వరరావు (బాబు), పురేటి. వెంకటేశ్వర్లు, రావి మాధవ రావు,మందలపు. రామారావు, దొండమూడి. రాంబాబు, బానోత్ సక్రు, మద్దినేని రమేష్ ఏలూరు వెంకటేశ్వరరావు, బాచినేని శ్రీకాంత్ అలవాల వెంకటరావు దానే రాజు, తేజవత్. లక్ష్మణ్, బాణోత్ సేటియ, గుగులోత్. చందర్, గుమ్మడి నరసింహారావు, రెడ్డిబోయిన. సాయిబాబు, లంకెపల్లి సత్యం, మద్దిబోయిన .వీరభద్రస్వామి, పాటి దామోదర్‌రావు, దుద్దుకురి రాము, దాడి ప్రవీణ్ , అనుగోజు.అశోక్ సగుర్తి. ప్రసాద్ బండారుపల్లి హరినాథ్ బాబు దుద్దుకూరు ముత్తయ్య, దాడి. శీను, దాడి రామకృష్ణ బద్దులూరి తిరుమలేశ్వర్ రావు, ముvvా.హరీష్ సాయి, రాసాల చంటి సరిహద్దు వెంకన్న చిక్కాల నాగరాజు దుద్దుకూరి హరినాథ్ బాబు సకుర్తి ప్రసాద్ కురినల నాగేంద్ర, అనుగోజు అశోక్. వరపర్ల మహేష్, లక్కమల్ల వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు సూదిపాక నరసింహారావు మోదంపురపు శేఖర్ వెంకటేశ్వర్లు సిర్రా వీరబాబు చిక్కాల సత్యం చింతకాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొమరాడ : టిడిపి జాతీయ కార్యదర్శి విద్య శాఖ మరియు పరిశ్రమల శాఖ నారా లోకేష్ 49వ పుట్టినరోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్

పాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ హాజరయ్యారు అనంతరం కేక్ కట్ చేసి కూటమి నాయకులతో లోకేష్ పుట్టిన రోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు అనంతరం మాదలింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు రానున్న పదో తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన వస్తువులు విద్యార్థులకు అందజేశారు అలాగే కొమరాడ జూనియర్ కాలేజ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద విక్రం పురం ఎంపీటీసీ సభ్యులు అరుకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు గులిపిల్లి సుదర్శన్ రావు ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కురుపాం నియోజవర్గ కొమరాడ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : మండలంలోని చినమేరంగిలో మాజీమంత్రి శత్రుచర్ల విజయరామరాజు స్వగృహంలో అయన ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మరియు

ఐటి శాఖామాత్యులు మంత్రివర్యులు నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అయన కేక్ ను కోసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ యువ నాయకులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ముున్ముందు ఆయన మరిన్ని ఉత్తమోత్తమ పదవులు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, అరకు పార్లమెంటరీ అధికార పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నందివాడ కృష్ణబాబు, మండల మాజీ వైస్ ఎంపిపి చంద్రమౌళి, రావాడ ఒట్టిగడ్డ వైస్ చైర్మన్ ముందేటి ప్రసాద్, ద్వారపురెడ్డి సోములు మాస్టారు, బొత్స ప్రకాష్, పూడి సీతారాం, ఎల్. తాతబాబు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ, మానవ వనరుల శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

బాబు పుట్టిన రోజు వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రేఖ పల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో, అనంతరం రేఖ పల్లి జంక్షన్ నందు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్డీయే కూటమి నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు,టిడిపి మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాస్ కేక్ కట్‌చేసి, కార్యకర్తలు, అభిమానులు టపాసులు కాల్చుకొని సంబరాలు జరుపు కొని నారా లోకేష్‌బాబుకి అభివందనాలు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. తెలియజేస్తూ జై లోకేష్ బాబు జైజై లోకేష్‌బాబు అని నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్రక కన్నారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ మాట్లాడుతూ తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాటలో నడుస్తూ యువ గళం పాదయాత్రలు చేపట్టి,మార్పు కోసం 226 రోజులూ,3,132 కీ.మీ. పాదయాత్రతో ప్రజల కోసం నిరంతరం కృషిచేసి విజయం సాధించిన లోకేష్ బాబు తండ్రి లోని మంచితనాన్ని పునికి పుచ్చుకొని కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అడగ్గానే సాయం అందించే మంచి మనసున్న మన లోకేష్‌బాబు తండ్రి బాటలోనే నడుస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తున్న యువతేజం శ్రీ నారా లోకేష్ బాబుకి ఎన్డీయే కూటమి మండల కమిటీ, కార్యకర్తలు ప్రజలందరి తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు అకొజు భాగ్యలక్ష్మి, ఐటీడీపీ కన్వీనర్ ముత్యాల సిద్దు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశరావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రమేష్, దేవస్థానం చైర్మన్ బొర్రా ఆదినారాయణ, బూత్ కన్వీనర్ ఆకోజు రంగాచారి, జనసేన పార్టీ కోట్ల మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బురక సారయ్య, వీర్ల శ్రీను, యూత్ నాయకులు పెట్టా శివ, ముసురు రామారావు, నాలారపు దుర్గారావు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ : మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ జన్మదిన

వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేకును కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. టిడిపి బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుదారులను ఆహ్వానించి పరిశ్రమల ఏర్పాటు కు ఆయన చేస్తున్న కృషి ఎనలేదని ఆయన చెప్పారు. టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యాన్ని కల్పించి కార్యకర్తలకు ఆయన భరోసానివ్వడం పార్టీ శ్రేణుల్లో ఉత్తేజ పరిచిందని ఆయన కొనియాడా రు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు భీమ్ నాయుడు, దాసు బాబు, సీనియర్ నాయకులు చిన్నం నాయుడు, నరసయ్య, లక్ష్మీ నాయుడు, హుస్సేన్, సుబ్బారావు, చంటి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల : అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మండల ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మరియు మంత్రివర్యులు గౌరవ శ్రీ నారా లోకేష్ గారి 42వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ జరిగినది, సదరు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వద్ది రాంబాబు గారు కేక్ కటింగ్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ, నారా లోకేష్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గత ఆరు నెలలుగా అనేక విధాలుగా కష్టపడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాల శ్రమిస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకు, కార్యకర్తల అభ్యున్నతి కోసం ఆయన తీసుకునే విధానాలు మరువ లేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, అడ్డతీగల మండల మాజీ పార్టీ అధ్యక్షులు వంక సతీష్, మాజీ ఎంపిటిసిలు పుడిగి ఆదిలక్ష్మి, బలుగు సత్యవతి, సీనియర్ నాయకులు జుజ్జవరపు శ్రీనివాస్ చౌదరి, కేసనకుర్తీ ఆనందరావు, నాయకులు సత్తి సత్తిరెడ్డి, కట్రు రాఘవ, బటాని వరలక్ష్మి, కింతాడ నాని మడపం పైడి దొర, మారిశెట్టి భద్రం,చిట్టోజి బాపనమ్మ, బిత్తర భూదేవి, కొల్లా బత్తుల సురేష్, పురోడికి దారబాబు, పొదుగు లక్ష్మణ్, చిడికోట నాగు, బెనరాజు వీరరెడ్డి, బిజెపి నాయకులు బాతు పండు, జనసేన నాయకులు, ముత్యాల సురేష్,కట్ల దుర్గ ప్రసాద్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీపట్నం : యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,

విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఇందుకూరు పంచాయితీలో నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మీడియాతో మాట్లాడుతూ తెలుగువారి అభివృద్ధికి పురోభివృద్ధికి బాటలు వేసే చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పని చేస్తున్నటువంటి లోకేష్ బాబు గారికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఐటీ రంగమే కాకుండా విద్యా రంగంలోనూ అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలూ కృషి చేస్తూ భావితరాలకు ఆశాజ్యోతిగా అదేవిధంగా కార్యకర్తలకు అండగా ఉన్నటువంటి లోకేష్ బాబు గారికి ప్రత్యేకంగా మరొక్కసారి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్రంలో భావి నాయకుడిగా తెలుగుదేశం పార్టీని తెలుగువారు ఉన్నంతకాలం తీసుకువెళ్లే విధంగా ప్రయత్నాలు చేస్తూ అదేవిధంగా కార్యకర్తలకు మనోధైర్యం ఇస్తున్నటువంటి లోకేష్ బాబు గారికి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ముచ్చు నాగేశ్వరరావు, నియోజవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్(మీ పండు),మాజీ ఎంపీటీసీలు చారపు రాంబాబు,కీర్తి గంగరాజు,ఇరేటి బ్రాహ్మజీ, పిసా కమిటీ ఉపాధ్యక్షులు కందికొండ గౌరిశ్వరి,ముచ్చు బాబురావు(లోకల్ సీఎం), అరకు పార్లమెంటు ఎమ్ స్ పి అధ్యక్షులు పల్లపాటి నాగేశ్వరావు,లంక హరి,రాచ శ్రీనివాసరెడ్డి,దబ్బా నాని,కర్రీ రాజీవ్,మల్లేష్, పాతాళ పండు,జనసేన నాయకులు కొమరం దొరబాబు, కారం దుర్గ ప్రసాద్, కొండ్ల సురేష్ రెడ్డి, తెలుగు మహిళలు జమ్మూ కవిత, ఇరేటి సుజాత, ఇరేటి పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ గళం నేత, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు 42వ జన్మదిన వేడుకలను

ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు సూచనలతో చింతపల్లి మండల కేంద్రంలో తెదేపా నాయకుడు పూజారి నారాయణమూర్తి గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో లోకేష్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలు, రోగులకు రొట్టెలు, పండ్లు, పాలను అందజేశారు. అదే క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను అందించడంతోపాటు విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మూర్తి మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో తెదేపాను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ బాబు అన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ బాబు అన్నారు. మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే విధంగా ఆయనకు ఆశీస్సులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కంకిపాటి రాములమ్మ,, మాజీ ఎంపీటీసీ లకె అప్పారావు, పూజారి శ్రీరాములు, మోహన్, ముvvల సత్తిబాబు, కంకిపాటి నాని, చంటిబాబు, తెదేపా అభిమానులు, యువత పాల్గొన్నారు.

చింతపల్లి : తెల్ల దొరల గుండెల్లో వణుకు పుట్టించిన స్వాతంత్ర్య సమరయోధుడు, రవి అస్తమించని సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భరతమాత

ముద్దుబిడ్డ ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్, అదేవిధంగా యువ గళం పాదయాత్రతో వైకాపా ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడి ఆ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసిన నేత, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల జన్మదిన వేడుకలను మండలంలోని కొమ్మంగి పంచాయతీ కేంద్రంలో గురువారం తెదేపా బూత్ కన్వీనర్ చల్లంగి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెల్ల దొరల గుండెల్లో వణుకు పుట్టించిన నేత నేతాజీ అయితే, నేడు వైకాపా శ్రేణుల్లో వణుకు పుట్టిస్తున్న యువ నేత నారా లోకేష్ అన్నారు. వైకాపా అతి విశ్వాసంతో వై నాట్ 175 అన్న నినాదానికి యువగళం పాదయాత్రతో తిరుగులేని తీర్పు ఇచ్చేందుకు కృషిచేసిన నారా లోకేష్ నిజమైన

ప్రజానాయకుడు అన్నారు. ఆయనతోపాటు, తెలుగు జాతి కోసం తెల్లదొరల గుండెల్లో వణుకు పుట్టించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యుడు చల్లంగి శ్రీను, తెదేపా నాయకులు గసాడి రాజేష్, లకే పొట్టి దొర, శ్రీను, నూకరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీలేరు : జీకేవీధి మండలం దారకొండలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దారకొండ

కమ్యూనిటీ హాల్లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పోతురాజు గోవిందరావు మాట్లాడుతూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అతనికి దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి యువతకి ఉద్యోగ విషయాల్లో కూడా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అలాగే స్థానిక ప్రాథమిక ఆసుపత్రిలో డాక్టర్ డికె. హిమబిందు సమక్షంలో రోగులకు బ్రెడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బైసెట్టి సుందర్రావు, తగ్గి బంగార్రాజు, శోభ జగన్, కెకె. పడాల్ మన్మధరావు, పెసా ఉపాధ్యక్షు శెట్టి రాంబాబు నీటి సంఘం చైర్మన్ బర్సయ్య వరద సత్తిబాబు లక్ష్మీనారాయణ, పి.కృష్ణ చిన్నారావు, రాంబాబు, పొట్టయ్య, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం, రింతాడా పంచాయతీ, ఏబులం ఎంపీపీ స్కూల్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్రె వీర వెంకట్, టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి పాండురాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ ,కొయ్యం ఇమ్మనుయేల్ పాల్గొన్న మాట్లాడారు. ఏబులం ఎంపీపీ స్కూలు వద్ద స్కూల్ పిల్లలతో కేక్ కట్ చేసి నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు టిడిపి, జనసేన పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జి పాండురాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంద్రంగి సత్యనారాయణ జనసేన పార్టీ నాయకులు వీర వెంకట్. కొయ్యం ఇమ్మానుయెల్. సోషల్ ఐటీ ఇంచార్జి. పార్టీ కార్యకర్తలు అభిమానులు స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల : జి మాడుగుల మండల కేంద్రంలో ఏపీ టీడీసీ డైరెక్టర్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిలి వారి గుడిలో పూజలు నిర్వహించారు. దేవుడు ఆశీస్సులు నారా లోకేష్ బాబుకి ఎల్లప్పుడూ ఉండాలని, అతని ఆరోగ్యం బాగుండాలని, భవిష్యత్తులో ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండాలని నాయకులు కోరారు. పూజలు అనంతరం జి మాడుగుల , లిగాంధీ నగర్ ఎంపీపీ పాఠశాలలోలి నాయకులు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లిఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబులి మాట్లాడుతూ విద్యారంగంలో నూతన శైలిని తీసుకురావడంలో మన విద్యాశాఖ ముఖ్యమంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక దృష్టి పెట్టారని,

విద్యాభ్యాసం ముగిసిన తర్వాత యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు లినోట్ బుక్స్ మరియు పెన్నులులి నాయకులు అందించారు. అలాగే జి.మాడుగుల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అనారోగ్యంతో ఉన్నవారికి బ్రెడ్, పాలు, పళు ్ర డాక్టర్ రవి చంద్రశేఖర్‌లి మరియు ఆసుపత్రి సిబ్బందితోలి కలిసి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొర్ర ఈశ్వరరావు(జి.మాడుగుల-2) మాతే రామారావు (కుంబిడీసింగీ) గెమ్మెలి అప్పారావు(పలమామిడి) కొటారి. బొంజు బాబు, తమర్భ గంతన్న దొర, మత్స్యరాస. పంతులు రాజు, భానుచందర్ రాజు, సేగ్గే కొండలరావు,(యూనిట్ ఇన్చార్జి) లోచలి మహేశ్, (బూత్ ఇంచార్జీ) వనుగు త్రినాథ్(అరకు పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యదర్శి) కోరబు నాగమణి (టీచర్)లకె. బాలయ్య దొర, రమణ (మండల బీసీ సెల్ అధ్యక్షులు), బొయిని సింహాద్రి, తుర్రె రాంబాబు, సోమేలి కొండబాబు, సోమేలి లక్ష్మయ్య, మతే లక్ష్మయ్య, మత్స్యరాస.నారాయణ రాజు (యూనిట్ ఇన్చార్జి) తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ & విద్యాశాఖ మంత్రివర్యులు

నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ & కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. లోకేష్ బాబు గారి జన్మదినం సందర్భంగా గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే గుమ్మలక్ష్మీపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు అందించడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు రైతులు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-కొమరాడ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు గులిపిల్లి సుదర్శన్ రావు అన్నారు గురువారం చిన్న కేర్జలా కొమరాడ గ్రామం లో గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఉచితపశు ఆరోగ్య శిబిరాలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఈనెల 20 నుండి 31 వరకు నిర్వహిస్తుందని, పశువైద్యులు రైతుల వద్దకే వచ్చి పశువులకు, మేకలకు వైద్యమందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పశు, గొర్రెల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సత్యనారాయణ మరడానవెంకట నాయుడు సంబంధించి శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-కొమరాడ : నేతాజీ సుభాష్ చంద్రబోస్128 జయంతి సందర్భంగా కొమరాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వై నాగేశ్వరరావు సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వై నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ఆజాద్ హింద్ ఫౌజు వ్యవస్థాపకులు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి మన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుపుకోవటం చాలా సంతోషకరమైన విషయం అని ముందుగా తెలియజేస్తూ ఈయన జననం 23 /1 / 189 7 లో జన్మించడం జరిగిందని అలాగే స్వతంత్రం కోసం 1945 సంవత్సరంలో విమాన ప్రమాదంలో మరణించినట్లు చెప్పినప్పటికి కూడా పూర్తిస్థాయిలో ధ్రువీకరించని పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఎంతోమంది అమరవీరుల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేదరికాన్ని తొలగించండి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కొల్లగొట్టిన వ్యక్తి రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అనే డైలాగ్ తో ఎంతోమంది నీ ఆకర్షించిన వ్యక్తి ఈయన ఇలాంటి సందర్భంలో ఆయన యొక్క స్ఫూర్తితో ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటానికి రానున్న రోజుల్లో యువతి యువకులు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా ఈరోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి నేతాజీ జయంతి జరుపుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఉపేంద్ర మరియు ఫిజిక్స్ కెమిస్ట్రీ హిస్టరీ ఉపాధ్యాయులతో పాటు కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-బెలగాం : జిల్లాలో పారిశ్రామిక రంగ అవకాశాలు ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పర్యాటక, ఆతిథ్య రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలని పారిశ్రామిక రంగ ప్రతినిధులకు తెలిపారు. పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక, ఆతిథ్య రంగాల్ని సేవా రంగాలుగా పరిగణన చేస్తున్న నేపథ్యంలో పర్యాటక రంగంతో పాటు ఆతిథ్య రంగాలైన హోటళ్లు తదితర వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఇండస్ట్రీయల్ పార్క్‌ను అభివృద్ధి చేయడం, ఐటీని ప్రోత్సహించడం, ఆన్ లైన్ పరీక్షల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటుకు అవకాశాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నట్లు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మినరల్స్ కు కూడా జిల్లాలో ఎక్కువ అవకాశాలు ఉన్నందున, దాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. నిమ్మగడ్డితో వస్తువుల తయారీ కేంద్రాల స్థాపనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పారిశ్రామిక విధానం క్రింద తయారీ, సేవా రంగాలకు పెట్టుబడి రాయితీ, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ రాయితీ, భూమార్పిడి, జీఎస్టి, వడ్డీ రాయితీ తదితర అంశాల్లో ప్రభుత్వ రాయితీ కల్పిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎంవి కరుణాకర్, సహాయ సంచాలకులు పి.సీతారాము, రామకృష్ణ, ఐపిఓ కిరణ్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఎ. రాజశేఖరరెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎన్. విజయ్ స్వరూప్, నాబార్డ్ ఎజిఎం దినేష్, జిల్లా రవాణా అధికారి ఎం. శశికుమార్, జిల్లా కార్మికశాఖ అధికారి రామకృష్ణ, పారిశ్రామిక ప్రతినిధులు ఉదయభాను, శ్రీదేవి, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటికకు మట్టి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు

ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ రాజు

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక హిందూ స్మశాన వాటికకు మట్టి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని స్థానిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అనూష దేవి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సాదారణ సర్వ సభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి లేవనెత్తిన వివిధ సమస్యల పరిష్కారం లో భాగంగా స్పందించిన ఏ పీ ఓ రాజు ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, వైకాపా అల్లూరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిందాడ అప్పారావు లతో కలిసి స్థానిక స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికకు అత్యవసరంగా కావలసిన రహదారి నిర్మాణానికి సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు కిలో మీటరు రహదారికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి మాట్లాడుతూ తరతరాలుగా హిందూ స్మశాన వాటికలో సమస్యలు రాజ్యమేలు తున్నాయన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా స్మశాన వాటిక లేక పోవడం, ఉన్న స్మశాన వాటిక స్థలానికి రక్షణ గోడ లేకపోవడంతో కబ్జాకు గురయ్యే ప్రమాదం లేక పోలేదన్నారు. స్మశాన వాటిక లోపలకు మృత దేహాలను తీసుకు వెళ్లేందుకు కనీసం సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు తలెత్తు తున్నాయని, వర్షా కాలంలో ఈ పరిస్థితి మరింతగా ఉంటుందన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులను అదిగమించాలనే ఉద్దేశంతో సర్వ సభ్య సమావేశంలో ఈ సమస్యలను లేవనెత్తడం జరిగిందన్నారు. స్పందించిన ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ వెంటనే స్మశాన వాటికను సందర్శించి అక్కడ ముందుగా అవసరమైన రహదారికి సంబంధించి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, స్పందించిన ఆయనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వారితో వైకాపా మహిళా నాయకురాలు సోమరాజు, నాయకులు ఎం దారబాబు, నాగేశ్వరరావు, చిందాడ దారబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించండి

ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

అల్లూరి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా

విశాలాంధ్ర-చింతపల్లి :- ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య చికిత్సలు పొందాలే తప్ప ప్రైవేటు వైద్యులను ఆశ్రయించి వ్యాధులను పరిస్థితి చేయి దాటి పోయే వరకు తెచ్చుకోవద్దని అల్లూరి జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా అన్నారు. వాముగెడ్డ కొత్తూరు గ్రామంలో ముగ్గురు నవజాత శిశువులు మృత్యువాత పడిన సంఘటనతో బుధవారం ఆ గ్రామంలో స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభావతి, జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మణిదీప్ ల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన ఆయన ముందుగా గ్రామంలో మృతి చెందిన నవజాత శిశువుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వైద్యులు, ఇతర అధికారులు, గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎవరికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా ముందుగా గ్రామంలోని ఆశా కార్యకర్త దృష్టికి తీసుకురావడంతో పాటు, వ్యక్తిగతంగానూ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లేందుకు సహకరించాలన్నారు. మన్య ప్రాంతంలో ఎక్కువమంది ప్రైవేటు వైద్యులను ఆశ్రయించడం, సొంత వైద్యంతో పరిస్థితిని విషమంగా మార్చుకుంటున్నారన్నారు. విషమించిన తరువాత సమీప ఆసుపత్రులకు రావడం వలన గత్యంతరం లేని పరిస్థితులలో మెరుగైన వైద్యం నిమిత్తం మైదాన ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలోనూ నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఆరోగ్య సమస్యలు తలెత్తిన ప్రారంభ దశలోనే సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయించినట్లయితే మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. మన్య ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సత్సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన్యంలో డోలి మోతలు లేకుండా చేయాలని సదుద్దేశంతో గర్భిణీల సౌకర్యార్థం గర్భిణీల వసతి గృహం పవిత్ర అనేక ఆరోగ్య పథకాలను రూపొందించాయన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లను నియమించి క్షేత్రస్థాయిలో వైద్యులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు గ్రామస్తులు కూడా గ్రామంలో ఉన్న ఆశ కార్యకర్తలు, అంగన్వాడీలు, ఏఎన్ఎం లు, ప్రభుత్వ వైద్యులకు సమస్యలు వివరించి మెరుగైన వైద్య సేవలు పొందాలని, అలాకాకుండా ప్రైవేటు విధులను ఆశ్రయించి, సొంత వైద్యాలు చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభావతి, జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మణిదీప్, స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ జివి రమణ, ఏ సిడిపిఓ రామలక్ష్మి, గ్రామస్తులు సాగిన గంగన్న పడాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 20లోగా పల్లె పండగ పనులు పూర్తికావాలి : కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో పల్లె పండగ కింద చేపట్టిన రహదారి పనులన్నీ ఫిబ్రవరి 20లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైతే అదనపు పనివారిని ఏర్పాటు చేసుకొని, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రహదారులు లేని గ్రామాలు ఉన్నాయని, అటువంటి వాటికి రహదారులు నిర్మించడం అదృష్టంగా భావించాలన్నారు. మీ కుటుంబంలో స్వంత పనులు ఏ విధంగా త్వరితగతిన పూర్తి చేస్తారో అంతే శ్రద్ధతో రహదారి పనులను పూర్తిచేయాలని పంచాయతీరాజ్ శాఖ, ఐటిడిఎ, పిఐయు ఇంజినీర్లకు కలెక్టర్ హితవు పలికారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ కింద చేపడుతున్న పల్లె పండగ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండగలో మంజూరు చేసిన పనులన్నీ వచ్చే నెల 20వ తేదీలోగా పూర్తిచేయాల్సి ఉన్నప్పటికీ, ఇంతవరకు ప్రగతి కనిపించక పోవడం పట్ల కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు 32 శాతం పనులకు మాత్రమే ప్రారంభించారని, మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పల్లె పండగ పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, దీనిపై జిల్లాల వారీగా ర్యాంకులు ఉంటాయని కావున ఇంజినీర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి అప్పగించిన లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. ప్రతీ రోజూ ప్రగతి ఉండాలని, రోజు వారీ ప్రగతి వివరాలను తమకు సమర్పించాలని అన్నారు. అదేవిధంగా పల్లె పండగ కింద చేపట్టిన బిటి, సిసి రోడ్లలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నాణ్యత లోపం ఉంటే చెల్లింపులు జరగబోవని కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నందు అప్ లోడ్ చేయాలని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె. రామచంద్రరావు, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి వి.వి నగేష్ బాబు, పిఆర్, ఐటిడిఎ, పిఐయు ఈఈలు, ఎఈఈలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి తప్పని జాడ్యం

చిన్నగెడ్డ గ్రామంలో జాతీయ రహదారిపైనే పైపు లీకేజీ

పేరుకు తగినట్లుగానే గ్రామంలో జాతీయ రహదారిపై చిన్నగెడ్డలా పారుతున్న నీరు

అక్కడే బట్టలు ఉతుకుతున్న మహిళలు

చోద్యంచూస్తున్న పాలకులు, అధికారులు

జనసేన మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి

విశాలాంధ్ర-చింతపల్లి : పైపులైను లీకేజీతో చిన్న గెడ్డ గ్రామంలో జాతీయ రహదారిపై రంధ్రం ఏర్పడి నీరు వృధాగా పోతుందని, దీనివలన జాతీయ రహదారికి సైతం జాడ్యం తప్పడంలేదని జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి(పండు) అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మన్యప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నప్పటికీ, చిన్నగెడ్డ గ్రామంలో జాతీయ రహదారి పైనే పైపులైను లీకేజీ అవుతుండడంతో గ్రామంలో ప్రధాన రహదారి నీటితో నిండిపోతుందని, ఇక్కడి నుంచే గ్రామంలోని మహిళలు నీటిని పట్టుకుంటున్నారని, అదేవిధంగా మహిళలు అక్కడే బట్టలు ఉతుక్కుంటున్నారన్నారు. జాతీయ రహదారి కావడంతో ఇక్కడ నీరు పట్టుకోవడం, బట్టలు ఉతుక్కోవడం తదితరాలతో గ్రామస్తులు రోడ్డుపై ఉండే పరిస్థితి తలెత్తిందని, దీనివలన జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చే వాహనదారులతో ఈ ప్రాంతంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదని, ప్రధాన రహదారిపై ఉన్న పైపు లీకేజీని మరమ్మత్తులు చేపట్టి గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా పైపులైను ఏర్పాటు చేయాలని, అదే క్రమంలో ఈ ప్రాంతంలో జాతీయ రహదారిని మరింత పటిష్టంగా నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పునరుద్ధరణ. రైతన్నలు ఖుషి

సిపిఎం పార్టీ ధర్నాకు స్పందించిన అగ్రికల్చర్ అధికారులు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప సిపిఎం నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పెదమట్టపల్లి గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులు నిలిపి వేయడం జరిగింది.మండల పరిధిలోని చాలా గ్రామాల రైతులు వారు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చిన ,కొనే నాదుడు లేక దిక్కు తోచని పరిస్థితిలో అక్కడే ధాన్యం బస్తాలను కుప్పలుగా పేర్చి ఎదురుచూస్తున్నారు. ఈ విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ వెంటనే స్పందించి పార్టీ నాయకత్వం ద్వారా సంబంధిత రైతులను సమీకరించి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిన్న ధర్నా కార్యక్రమం చేయడం, ధాన్యం కొనుగోలు కేంద్రం పునరుద్ధరించాలని పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన అధికారులు గురువారం వెంటనే కొనుగోలు కేంద్రం తెరిచి అక్కడకు వచ్చినటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం అమ్ముకుంటున్న రైతులు వారి సమస్య పరిష్కారం అవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విజయవంతమైన ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తులసిపాక ఎర్రగొండ పాకలలో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో గర్భిణీ స్త్రీలు .పోస్ట్ నేటల్. చిల్డ్రన్స్ వైద్య సేవల గురించి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలు నెలకి రెండుసార్లైనా డాక్టర్ కోరిక మేరకు చెకప్ చేయించుకోవాలన్నారు. అలాగే స్కానింగ్ చేయించుకోవాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందిగా ఉంటే వైద్యశాలకు వెంటనే వెళ్లాలని అలాగే 0-1 ఇయర్ చిల్డ్రన్స్ పిల్లలను చలికాలం సమయంలో చిల్డ్రన్స్ చలికి ఎక్కువగా చల్లటి గాలి రానివ్వకుండా చూసుకోవాలని సూచించారు. కనుక వారిని ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలన్నారు. బేబీకి ఊపిరి సరిగా తీసుకుంటున్నారా లేదా జలుబు చేసిందా లేదా జ్వరం వచ్చిందా లేదా అని అప్పుడప్పుడు గమనిస్తూ అన్నీ చూస్తూ ఆ బేబీ ఆరోగ్య పరిస్థితులు చూసుకుంటూ ఉండాలని ఆ బేబీని వెచ్చగా ఉండేటట్లు చూసుకోవాల సలహాలు ఇచ్చారు. అలాగే మలేరియా నుండి ఏ విధంగా బయటపడాలనే దాని గురించి వివరించి చెప్పడం జరిగింది. అలాగే మలేరియా రాకుండా ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా చూసుకోవాలని . మురికి గుంటలు లేకుండా చూసుకోవాలని ఈ సీజన్ బట్టి నీటిని ఎక్కువగా వేడి చేసినా నీటిని తాగాలన్నారు. ఆహారం కూడా ఎక్కువగా తీసుకోవాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని తెలిపారు. ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో హెల్త్ స్టాఫ్ డాక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి సూపర్వైజర్స్. ఎయన్‌యంలు హెల్త్ అసిస్టెంట్ ఆశాలు పాల్గొనడం జరిగగింది.

ప్రేరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

సీఐ వినోద్‌బాబు

విశాలాంధ్ర-చింతపల్లి : జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సిఐ వినోద్ బాబు అన్నారు. ఈనెల 30న, చింతపల్లిలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఇన్నోవ్ సోర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సహకారంతో టాటాఎలక్ట్రానిక్స్ సంస్థలో ఉద్యో గాలను కల్పిస్తారన్నారు. 18 నుంచి 25 ఏళ్ల వయసు కలిగిన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు పదవ తరగతి, డిప్లమో, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ తదితర విద్యార్హత కలిగిన వారు నేరుగా తమ పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలు సమర్పించాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయంతో పాటు శిక్షణ అనంతరం ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. విశాఖపట్నం, నర్సాపూర్, కోలార్, హెరీసూరు, బెంగళూరు వంటి ప్రాంతాల్లోని పేరొందిన కంపెనీల్లో నియామకాలు ఉంటాయన్నారు. నెలకు రూ.18,950 లు(ఇతర అలవెన్స్ లు) కలిపి వేతనం చెల్లిస్తారన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సేవా ఆశ్రమాన్ని మన్యం జిల్లా బాలల హోమ్స్ సంరక్షణ మరియు తనిఖీల కమిటీ సందర్శన

విశాలాంధ్ర ,సీతానగరం/పార్వతీపురం: జిల్లా బాలల సంరక్షణ మరియు తనిఖీల కమిటీ సభ్యులు జిల్లాలోని ఉన్నటువంటి డీకే పట్నంలో ఉన్న లవ్స్ హోమ్, లచ్చయ్యపేటలో ఉన్న పూజ్య శ్రీస్వామి దయానంద సరస్వతి సేవాశ్రమంను తనిఖీలను నిర్వహించారు.ఈ చిల్డ్రన్ హోమ్స్ తనిఖీల్లో భాగంగా పిల్లలు సంరక్షణలో మౌలిక వసతులు మరియు గృహాలను జిల్లాకమిటీ సభ్యులు పరిశీలించారు. పార్వతపురం మన్యం జిల్లా ఇన్చార్జి బీవీ రవికుమార్ హోమ్స్ పరిశీలన తర్వాతే వసతి గృహాలకు లైసెన్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు తప్పనిసరిగా మౌలిక వసతులు ఉండాలని, కనీస అవసరాలు ఉండాలని తెలియజేశారు. జిల్లాబాల బాలికల వసతుల తనిఖీ కమిటీ అధికారులు జిల్లా లీగల్ కం ప్రోబేషన్ ఆఫీసర్ పి శ్రీధర్ మాట్లాడుతూ చిల్డ్రన్ హోమ్స్ వసతులు తగ్గే పిల్లలు మేనేజ్మెంట్ కి సూచించారు.కమిటీ సభ్యులు జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ ఐ సి -ఎస్ ప్రసాదరావు మరియు జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ - నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ ఎం అరసవిల్లి నాయుడు చిల్డ్రన్ హోమ్స్ మేనేజ్మెంట్ సురేష్ నల్ల , సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మెకానిక్ వర్క్ షాప్ దగ్ధం

విశాలాంధ్ర, గుమ్మలక్ష్మీపురం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఎల్విన్ పేట, కేదరీపురం పోవు మార్గంలో ని గౌరీ మెకానిక్ వర్క్ షాపు లోని ఎయిర్ కంప్రెసర్ మరియు పనిముట్లతో సహా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కాలి పోయాయి, స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక (ఫైర్ ఇంజన్) వాహనం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు, కొంతమేరకు ఆస్తి నష్టము జరిగిందని అగ్నిమాపక శాఖ వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రోడ్డు ప్రక్కన తాత్కాలికంగా నిర్మించిన రేకు చెట్లకు విద్యుత్ శాఖ వారు విద్యుత్ మీటర్లు మంజూరు చేయడము ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు, పక్కా భవనాలు నిర్మించిన వారు విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తులు సమర్పిస్తే అలాంటి వాటికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయడం లేదని వారు అన్నారు, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ మీటర్లు ఇచ్చే సమయంలో పరిశీలించి ఇస్తే బాగుంటుందని అంటున్నారు.

భైరపురం గ్రామంలో ఎల్సీడీ సర్వే

విశాలాంధ్ర-బలిజిపేట : మండలంలో పెద్దపెంకి భైరపురం గ్రామంలో ఎల్సిడి సర్వే బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి క్రాంతి కిరణ్మయి, సిబ్బంది గురువారం నిర్వహించారు సర్వేలో భాగంగా ఇంటింటికి సర్వే చేయగా అనుమానిత లెప్రసీ కేసులను గుర్తించివారిని పరీక్షించి విజయనగరం జిల్లా ఆంకాలజీ యూనిట్‌కి పంపించాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.
07

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర - సీలేరు : వాహనాలకు రికార్డులు ఎంత అవసరమో ద్విచక్ర వాహనం నడిపే వారికి హెల్మెట్ కూడా అంతే అవసరం అని జీకేవీధి సీఐ వరప్రసాద్ అన్నారు. జీకే వీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీలో తనిఖీలు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రమాదం సంభవించినప్పుడు శరీరంలో ఎక్కడ గాయాలైనా బతికే అవకాశం అవకాశం ఉంటుంది కానీ తలకు గాయం అయితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని హెల్మెట్ ప్రాణానికి రక్షణ అని సిఐ అన్నారు.

గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌ను విడుదల చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-పాడేరు : సామ్‌సంగ్ తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 25 ప్లస్, గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్‌ఫోన్‌లను ఈరోజు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇవి సామ్‌సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ సహచరుడిగా నూతన ప్రమాణాన్ని నెలకొల్పాయి. 'గొప్ప ఆవిష్కరణలు వాటి వినియోగదారుల ప్రతిబింబం, అందుకే ప్రతి ఒక్కరూ తమ పరికరాలతో మరింత సహజంగా మరియు సౌకర్యవంతంగా సంభాషించడానికి సహాయపడటానికి మేము గెలాక్సీ ఏఐని అభివృద్ధి చేసామని అదే సమయంలో వారి గోప్యత సురక్షితంగా ఉందని విశ్వసిస్తున్నాము' అని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్ హెడ్ టిఎం రోహ్ అన్నారు. "గెలాక్సీ ఎస్ 25 సిరీస్ ఏఐ -ఇంటిగ్రేటెడ్ ఓఎస్ కి తలుపులు తెరుస్తుందనీ, ఇది మనం టెక్నాలజీని ఎలా ఉపయోగిస్తాము మరియు మన జీవితాలను ఎలా గడుపుతాము అనే వాటిని మారుస్తుంది" అని అన్నారు. వన్ యుఐ 7తో వచ్చే మొదటి స్మార్ట్‌ఫోన్, గెలాక్సీ ఎస్25 సిరీస్. ఇది సామ్‌సంగ్ ఏఐ-ఫస్ట్ ప్లాట్‌ఫామ్, ఇది ఏఐ -ఆధారిత వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలను సాధ్యం చేస్తూ అత్యంత సహజమైన నియంత్రణలను అందించడానికి రూపొందించబడిందన్నారు. మల్టీమోడల్ సామర్థ్యాలతో కూడిన ఏఐ ఏజెంట్లు గెలాక్సీ ఎస్ 25 సహజంగా అనిపించే పరస్పర చర్యల కోసం టెక్స్ట్, ప్రసంగం, చిత్రాలు మరియు వీడియోలను అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తాయని తెలిపారు.